RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440



తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 1 | 18- 3 - 2024 సోమవారం | పేజీలు : 6 | వెల.4/-

## ఆంధ్రా సమాచారం

# సజావుగా ఏపీ గ్రూప్ వన్

301 కేంద్రాల్లో పరీక్ష నిర్వహణ



- పేపర్ 1, పేపర్ 2.. అభ్యర్థుల హాజరు
- అడుగడుగునా పోలీసులు తనిఖీలు
- కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లకు బ్రేక్
- ఆద్యంత్రం కమాండ్ కంట్రోల్‌లో పర్యవేక్షణ
- ఒంగోలులో కాపీ యత్నం.. అభ్యర్థి పట్టివేత

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం ఏపీపీఎస్సీ గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష జరిగింది. ఈ మేరకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. 1, 48,881 మంది అభ్యర్థులు పరీక్షకు సర్వసన్నద్ధమయ్యారు. వీరి కోసం 301 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరక పేపర్ 2 పరీక్ష జరిగింది. గ్రూపు 1 పరీక్షలు జరిగే కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ విధించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, అనంతపురం, కడప, కర్నూలు సహా అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు పరీక్షల నిర్వహణ, సదుపాయాలు, అవాంఛనీయ ఘటనల నివారణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఇద్దరు పురుష, ఇద్దరు మహిళా పోలీసులను నియమించారు. పరీక్షల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక ఐఏఎస్ అధికారిని ఇన్ చార్జ్‌గా అపాయింట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పరీక్షల తీరుతెన్నును కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఏపీపీఎస్సీ అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. పరీక్ష అనంతరం ఆన్సర్ సీట్లు ఇతర సామాగ్రిని కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.

### ఒంగోలులో కలకలం

గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణలో ఏపీపీఎస్సీ అధికారులు ఎంత పటిష్ట, పకడ్బందీ ఏర్పాట్లు చేసినా,.ఓ అభ్యర్థి తన కాపీయింగ్ తంత్రాన్ని ప్రయోగించి ఇన్విజిలేటర్కు అడ్డంగా దొరికిపోయిన ఘటన ఒంగోలులో కలకలం రేపింది. ఒంగోలు వెంగముక్కపాలెంలో క్విస్ ఇంజనీరింగ్ కాలేజీలో గ్రూప్ 1 పరీక్షకు హాజరైన ఓ అభ్యర్థి సెల్ ఫోన్ ద్వారా సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశాడు. సెల్ ఫోన్లను లోనికి అనుమతించకుండా పోలీసులు, పరీక్ష నిర్వహణాధికారులు ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఆ అభ్యర్థి చేతికి సెల్ ఫోన్ ఎలా వచ్చిందో అర్థం కాని స్థితిలో ఇన్విజిలేటర్ పరీక్ష రాస్తున్న అభ్యర్థిని అడ్డుకున్నారు. పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డి కామెంట్స్



# అణచివేత నుంచి విముక్తి!

స్వేచ్ఛకు మించింది ఏదీ లేదు

- కేసీఆర్ పాలనలో రాచరిక పోకడలు
- వారసులే ఆధిపత్యం చెలాయించాలనే ధోరణి
- ప్రశ్నించివారికి అణచివేతలు ఎదురయ్యాయి
- పాలనలో నిజాం నకలునే కేసీఆర్ చూపించారు
- తెలంగాణ సంస్కృతిని మరిచిపోయేలా చేశారు
- అనుకోకుండానే కొన్ని గంజాయి మొక్కలు పెరిగాయి
- వాటిని ఇప్పుడు తాము కూకటి వేళ్లతో పీకేస్తాం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం
- ఆరోగ్యశ్రీ కింద పది లక్షల దాకా వెసులుబాటు
- గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్
- 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్
- ఎన్నికల షెడ్యూలు వచ్చింది.. ఇక రాజకీయాలు చూపిస్తా
- మీట్ ది ప్రెస్‌లో పలు విషయాలు వెల్లడించిన సీఎం రేవంత్

తెలంగాణలో ప్రజలు అద్భుత తీర్పు ఇచ్చారని.. స్వేచ్ఛకు మించింది ఏదీ లేదని నిరూపించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నిజాంను తరిమికొట్టిన చరిత్ర ఉన్న తెలంగాణ మళ్లీ అలాంటి రాజరిక పోకడలు అవలంభించిన బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో పలు విషయాలు సీఎం రేవంత్‌రెడ్డి షేర్ చేసుకున్నారు.

### ఆధిపత్య పోకడలను ప్రజలు నమ్మలేదు

"యువకుల ఆత్మబలిదానాలతో సమైక్య పాలన నుంచి విముక్తి పొంది ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో కేసీఆర్ రాజరిక పోకడలను మళ్లీ తీసుకువచ్చారు. తన వారసులే ఆధిపత్యం చెలాయించాలని కోరుకున్నారు. కేసీఆర్ నిజాం నకలునే మళ్లీ చూపించారు. ప్రశ్నిస్తే అణచివేయాలని అనుకున్నారు. తిరుగుబాటు చేసినవారందరినీ అణచివేశారు. దీంతో ప్రజలు మార్పు కోరుకుని కాంగ్రెస్ పరిపాలనను తీసుకువచ్చారు" అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

### రాష్ట్ర గీతంగా జయజయహే తెలంగాణ

"ధర్నాచౌక్ వద్దు అన్న వారిని కూడా ధర్నా చేసుకోనిచ్చిన ప్రభుత్వం మాది. ప్రగతిభవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలకు ప్రవేశం కల్పించాం. ముఖ్యమంత్రి సహా మంత్రులందరూ ప్రజలకు అందుబాటులో ఉన్నారు. సామంతులలాగా అధికారం కొద్దిమంది అధికారుల చేతిలో పెట్టకుండా అధికారులందరికీ పాలనలో స్వేచ్ఛను కల్పించి పారదర్శకతను తీసుకువచ్చాం. ఉద్యమంలో మాట్లాడిన మాటలను మర్చిపోయి కేసీఆర్ తెలంగాణ సంస్కృతిని చెరిపే ప్రయత్నం చేశారు. మేం వచ్చిన తర్వాత జయజయహే తెలంగాణను రాష్ట్ర గీతంగా మార్చి తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులు చేశాం"అని వెల్లడించారు.

"ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉచిత బస్సు పథకం తీసుకువచ్చి, ఆరోగ్య శ్రీ పరిమితి పెంచాం. గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ₹500కే గ్యాస్ సిలిండర్ ఇచ్చాం. తెలంగాణ విద్యుత్ రెగ్యులేటరి కమిషన్ (ఈఆర్సీ)లో కేసీఆర్ నాటిన గంజాయి మొక్క ఒకటి గృహజ్యోతి డబ్బులు ముందే డిస్కంలకు ఇవ్వాలని ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది. ఇచ్చిన వ్యక్తి ఇంటి పేరు కూడా తన్నీరు. ఈ తన్నీరుకు గతంలో రైతులకు ఉచిత విద్యుత్ డబ్బులు కేసీఆర్ ముందే ఇచ్చాడో లేదా తెల్వదా. ఈ గంజాయి మొక్కలన్నింటిని సమూలంగా పీకేస్తాం.. ఎన్నికల కోడ్ వచ్చింది.. ఇక అసలు రాజకీయాలు అంటే ఏమిటో చూపిస్తాం" అని సీఎం రేవంత్ హెచ్చరించారు.

# వ్యాపారులకు రేవంత్ బ్లాక్‌మెయిల్

- నడమంత్రపు సిరిలా సీఎం పదవి
- ఫోన్ ట్యాపింగులకు పాల్పడుతున్నాడు
- బీజేపీ నేత ఈటల సంచలన ఆరోపణలు



జూబ్లీహిల్స్, మార్చి 17: రాహుల్ గాంధీకి ఫండ్స్ పంపటానికి రాష్ట్రంలోని వ్యాపారులను సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సంచలన ఆరోపణలు చేశారు. వ్యాపారులను ఆయన బెదిరిస్తున్న చిట్టా రికార్డు అవుతున్నదని అన్నారు. పిల్లి కండ్లు మూసుకొని పాలు తాగినట్టు రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.ఆదివారం మీడియాతో మాట్లాడిన ఈటల.. రాష్ట్రంలో అన్నీ తానేనని రేవంత్ విర్రవీగుతున్నారని, దానికి తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని మండిపడ్డారు.

## నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకోండి

- లేకపోతే రక్తపాతం జరుగుద్ది
- డొనాల్డ్ ట్రంప్ కామెంట్స్ వైరల్
- బైడెన్ చెత్త అధ్యక్షుడని మండిపాటు
- అమెరికన్ ఓటర్లకు వెన్నుపోటు పొడిచారని ఆగ్రహం



అమెరికా అధ్యక్షుడిగా తనను ఎన్నుకోకపోతే దేశంలో రక్తపాతం తప్పదని రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. అధ్యక్ష ఎన్నిక జరగనున్న నవంబర్ 5 అమెరికా చరిత్రలో అత్యంత ముఖ్యమైన తేదీ అని చెప్పారు. ఒహియోలోని వాండాలియాలో జరిగిన ర్యాలీలో ట్రంప్ మాట్లాడారు. అయితే ఈ వ్యాఖలు ఏ ఉద్దేశంలో చేశారో స్పష్టంగా వెల్లడించలేదు. అధ్యక్షుడిగా తాను ఎన్నికైతే అమెరికాకు దిగుమతి చేసుకున్న కార్లను చైనా విక్రయించలేదని పేర్కొన్నారు. మెక్సికోలో కార్లను తయారు చేసి వాటిని అమెరికన్లను అమ్మాలని డ్రాగన్ దేశం చూస్తున్నదని విమర్శించారు.తన ప్రత్యర్థి అయిన జో బైడెన్‌ను 'చెత్త' అధ్యక్షుడిగా అభివర్ణించారు. వలసదారులకు మిలియన్ల కొద్ది వర్క్ పర్మిట్లు మంజూరు చేయడం ద్వారా ఆఫ్రికన్అమెరికన్ ఓటర్లకు బైడెన్ వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు.

# కేసీఆర్‌కు థ్యాంక్స్

- చేవెళ్లకు సేవ చేసే చాన్స్ ఇచ్చారు
- బీఆర్ఎస్‌ను వీడుతున్నట్టు రంజిత్‌రెడ్డి వెల్లడి
- గులాబీ దళపతి కేసీఆర్‌కు రాజీనామా లేఖ
- సోషల్ మీడియా ట్విట్టర్‌లో పోస్టు బహిర్గతం



బీఆర్ఎస్ పార్టీనీ మరో ఎంపీ వీడిపోయారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు ఆదివారం ఉదయం వెల్లడించారు. ఈ మేరకు పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ పంపించారు. చేవెళ్ల ప్రజలకు సేవ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చినందుకు కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కాగా, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. బీఆర్ఎస్‌ను ఖాళీ చేయడమే టార్గెట్ గా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. బీఆర్ఎస్‌కి చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి గుడ్ బై చెప్పగా, ఇప్పటికే ఉమ్మడి జిల్లాల్లోని ముగ్గురు జెడ్పీ చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరారు.

### కాంగ్రెస్ ముఖ్య నేతలతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..

సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ఎమ్మెల్యే లు ప్రకాష్ గౌడ్, యాదయ్య కలిశారు. కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను మల్కాజిగిరి, మేడ్చల్ ఎమ్మెల్యేలు రాజశేఖర్ రెడ్డి, మల్లారెడ్డి ఇటీవల కలిశారు. చేవెళ్ల లోక్‌సభ నుంచి రంజిత్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి పట్నం సునీతా రెడ్డిని బరిలో దింపాలని కాంగ్రెస్ యోచిస్తున్నట్లు సమాచారం.

# గ్రూప్ 1 కోసం దరఖాస్తుల వెల్లువ

- 563 పోస్టులకు 4.03 లక్షల అప్లికేషన్లు
- వివరాలు వెల్లడించిన టీఎస్‌పీఎస్సీ




తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల 563 గ్రూప్1 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. దరఖాస్తు చేసుకునేందుకు తొలుత ఈ నెల 14 వరకు అవకాశం ఇచ్చిన టీఎస్‌పీఎస్సీ ఆ తర్వాత మరో రెండు రోజులు.. శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు పొడిగించింది. ఈ పోస్టులు ఎక్కువగా ఉండ టంతో నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో దరఖాస్తు చేసుకున్నారు. శనివారం సాయంత్రంతో దర ఖాస్తు గడువు ముగిసింది. దీంతో మొత్తం 4.03 లక్షల దరఖాస్తులు వచ్చాయని టీఎస్‌పీఎస్సీ తెలిపింది.

# ఎమ్మెల్సీ కవితకు కాస్త రిలీఫ్

## సానుకూలంగా స్పందించిన కోర్టు



- ఫ్యామిలీ పర్సన్స్‌ను కలవొచ్చు
- అడ్వొకేట్స్‌తో మాట్లాడవచ్చు
- ఇంటి భోజనం తెప్పించుకోవచ్చు
- న్యాయం గెలుస్తుంది అంటున్న గులాబీ శ్రేణులు

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కాస్త రిలీఫ్ దక్కింది. వారం రోజుల పాటు కవితను ఈడీ కస్టడీకి తీసుకుంది. శనివారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సుదీర్ఘంగా జరిగిన వాదనల అనంతరం.. ఈ నెల 23వ తేదీ వరకు ఈడీ కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇచ్చింది. అయితే.. కుటుంబ సభ్యులను కలిసేందుకు అనుమతివ్వాలని కోరగా కోర్టు దీనికి సానుకూలంగా స్పందించింది. 'ప్రతిరోజూ కుటుంబ సభ్యులు, న్యాయవాదులు కవితను కలవొచ్చు. ఇంటి నుంచి భోజనం తెప్పించుకోవచ్చు' అని కోర్టు తెలిపింది. కవిత తరఫున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి వాదనలు వినిపించగా, ఈడీ తరఫున న్యాయవాదులు, స్పెషల్ పీపీ ఎన్ కే మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. కాగా, ఇది కవితకు రిలీఫేనని బీఆర్ఎస్ శ్రేణులు అంటున్నాయి. విచారణలో ఏం జరిగిందని తెలుసుకోవడానికి, ధైర్యం చెప్పడానికి వెసులుబాటుగా ఈ నిర్ణయం ఉంటుందని పలువురు అంటున్నారు. అయితే.. కచ్చితంగా న్యాయం గెలుస్తుందని.. కోర్టులపై తమకు నమ్మకం గులాబీ నేతలు అంటున్నారు.

# మళ్లీ నోటీసులు!

## కేజ్రీవాల్‌కు ఈడీ సమన్లు



ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి సమన్లు జారీ చేశారు. అయితే.. ఈ సమన్లు ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించినవి కావని మంత్రి అతిశీ స్పష్టం చేశారు. ఢిల్లీ జల మండలిలో చోటు చేసుకున్న అవకతవకలకు సంబంధించిన కేసులో మార్చి 21న ఈడీ కేంద్ర కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని ఆ నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు తెలిపారు. కాగా, ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఈడీ అధికారులు కేజ్రీవాల్‌కు ఇప్పటికే ఎనిమిదిసార్లు సమన్లు పంపించారు. అయితే ఈ సమన్లకు ఆయన స్పందించకపోవడంతో ఢిల్లీ కోర్టులో ఈడీ రెండు ఫిర్యాదులు నమోదు చేసింది. దీనిపై శనివారం విచారణ సందర్భంగా కేజ్రీవాల్ కోర్టు ముందు హాజరయ్యారు. చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆయనకు బెయిల్ కూడా మంజూరు చేశారు. కాగా, ఆ మరుసటి రోజే కేజ్రీవాల్‌కు ఈడీ మరోసారి సమన్లు పంపింది. కేజ్రీవాల్ తాజాగా ఈడీ సమన్లు ఇవ్వడం ఇది తొమ్మిదోసారి. దీంతో ఈ సమన్లు ఢిల్లీ మద్యం పాలసీ కేసుకు సంబంధించినవే అని అంతా భావించారు. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు కూడా వచ్చాయి. ఈ వార్తలను ఆప్ నేతలు ఖండించారు. తాజా సమన్లు జలమండలికి సంబంధించి కేసులో జారీ చేసినట్లు స్పష్టతనిచ్చారు.



# జగన్మోహిని అవతారం

- భక్తులకు దర్శనమిచ్చిన నారసింహుడు

యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7వ రోజు ఉదయం జగన్మోహిని అలంకార సేవలో నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి అశ్వవాహన సేవ, ఎదుర్కోల్ల మహోత్సవం జరిగింది. కాగా, ఆదివారం సెలవు దినం కావడంతో యాదగిరిగుట్ట నరసన్న దర్శనానికి భక్తుల రద్దీ పెరిగింది. ఉచిత దర్శనానికి 2 గంటల సమయం. ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఒక గంట సమయం పడుతోంది. కాగా, ఆలయ మహా ఉద్ఘాటన తర్వాత రెండోసారి బ్రహోత్సవాలు జరుగుతుండగా, ఈ నెల 21వ తేదీ వరకు వేడుకలు కొనసాగనున్నాయి.

# సీఏఏ అమలుకు గుజరాత్ శ్రీకారం

- 18 మంది పాక్ శరణార్థులకు భారత పౌరసత్వం

ముస్లిమేతర హిందువులకు భారత పౌరసత్వం కల్పించేలా కేంద్రం తీసుకొచ్చిన సీఏఏ (CAA) చట్టాన్ని అమలు చేసేందుకు గుజరాత్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా అహ్మదాబాద్‌లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న 18 మంది పాకిస్థానీ హిందూ శరణార్థులకు భారత పౌరసత్వం కల్పించింది. అహ్మదాబాద్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ సహాయ మంత్రి హర్ష్ సంఘవి వారికి పౌరసత్వం ప్రదానం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. ఇప్పటివరకు 1,167 మందికి పౌరసత్వం ఇచ్చినట్లు పేర్కొంది. 2016, 2018 గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్ మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని మంజూరు చేయడానికి గుజరాత్‌లోని అహ్మదాబాద్, గాంధీనగర్, కచ్ జిల్లా కలెక్టర్లకు అధికారం ఉందని అందులో వెల్లడించింది.



# ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఓకే!

## ఎస్సెస్సీ విద్యార్థులకు గ్రేస్ టైమ్

## నేటి నుంచే పదోతరగతి పరీక్షలు

## ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం



హైదరాబాద్, మార్చి 17

రాష్ట్రంలో పదోతరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఐదు నిమిషాలు అదనంగా గ్రేస్ టైమ్ ఇచ్చారు. అంటే విద్యార్థులను ఉదయం 9.35 గంటల వరకు పరీక్షాకేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులు సాధ్యమైనంత ముందుగా పరీక్షాకేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షాకేంద్రాల్లోకి అనుమతిస్తారు. విద్యార్థులు పేపర్లు, ఇతరత్రా పత్రాలను వెంట తీసుకెళ్లకూడదని అధికారులు సూచిస్తున్నారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే డిబార్ చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఎస్సెస్సీ పరీక్షలకు హాజరయ్యేవారికి ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. హాల్‌టికెట్ చూపిస్తే ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణం చేసే అవకాశాన్నిచ్చింది. ఈ సౌకర్యాన్ని సెలవు రోజుల్లోనూ వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో కాంబినేషన్ టికెట్‌తో ప్రయాణం చేయవచ్చని వెల్లడించారు.

# హైదరబాద్‌లో శారీ రన్

## పీపుల్స్ ప్లాజాలో పాల్గొన్న నారా బ్రహ్మణి



తనైరా సంస్థ, బెంగళూరుకు చెందిన ప్రముఖ ఫిట్‌నెస్ కంపెనీ జేజే యాక్టివ్ సంయుక్తంగా హైదరాబాద్‌లో శారీ రన్ నిర్వహించాయి. పీపుల్స్ ప్లాజా వద్ద ఈ కార్యక్రమాన్ని హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి జెండా ఊపి ప్రారంభించారు. సుమారు 3 వేల మంది మహిళలు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. చీర సంప్రదాయంతో పాటు స్త్రీలకు గుర్తింపును తీసుకువస్తుందని ఈ సందర్భంగా నారా బ్రహ్మణి అన్నారు. చీరలు మహిళలకు హుందాతనం, గౌరవాన్ని ఇస్తాయని చెప్పారు.

# కరెంట్ అఫైర్స్

## Current Affairs



- 1. INAS 334 'సీహాక్స్' మార్చి 2024లో ఏ ఇండియన్ నేవల్ స్టేషన్ (INS)లో ప్రారంభించబడింది?

జ:- INS ఇంఫాల్.

- 2. రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లో భారత సైన్యం ఏ రోజున స్వదేశీ ఆయుధ వ్యవస్థలు మరియు ప్లాట్‌ఫారమ్‌ల ట్రై-సర్వీస్ ప్రదర్శనను నిర్వహిస్తోంది?

జ:- 12 మార్చి 2024.

- 3. సుధా మూర్తిని ప్రెసిడెంట్ ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. భారత ప్రభుత్వం ఏ సంవత్సరంలో సామాజిక సేవ కోసం భారత దేశం యొక్క నాల్గవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీని ప్రదానం చేసింది?

జ:- 2006.

- 4. మార్చి 2024లో ఇండియా-యుకె అచీవర్స్ ఆనర్స్ విజేతలు ఎవరు?

జ:- జోయా అక్తర్ మరియు అస్మా ఖాన్.

- 5. తిరువనంతపురంలోని IISTలో భారత్ సెమీ కండక్టర్ రీసెర్చ్ సెంటర్ (BSRC) ప్రాంతీయ కేంద్రాన్ని మరియు తిరువనంతపురం మరియు కొచ్చిలో సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా (STPI) కేంద్రాలను ఎవరు ప్రారంభించారు?

జ:- కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్.

- 6. స్థిరమైన నగరంలో కొత్త కళ మరియు సాంస్కృతిక గమ్యస్థానమైన IMERSIని ఇటీవల ఏ దేశం ప్రారంభించింది?

జ:- యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE).

- 7. రష్యా ఇటీవలే 'పార్స్-1' అనే ఇమేజింగ్ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపింది. ఇది ఏ దేశానికి చెందిన ఉపగ్రహం?

జ:- ఇరాన్

- 8. ప్రతి సంవత్సరం "అంతర్జాతీయ నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నిరోధక అవగాహన దినోత్సవం" ఏ రోజున జరుపుకుంటారు?

జ:- 05 మార్చి

- 9. ఆసియా రివర్ రాఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ ఎక్కడ నిర్వహించబడుతోంది?

జ:- సిమ్లా

- 10. ఇటీవలే స్థాపించబడిన "INS జటాయు" కవరత్తిలో భారత నౌకాదళ స్థావరం.

జ:- రెండవ

## హైదరాబాద్ జూలో

# 125 ఏళ్ల తాబేలు మృతి

హైదరాబాద్ జూలోని 125 ఏళ్ల వయసున్న ఓ మగ తాబేలు చనిపోయింది. ఈ గాలాపాగోస్ జెయింట్ తాబేలును 1963లో పబ్లిక్ గార్డెన్స్ నుంచి జూ పార్క్‌కు తరలించారు. అయితే.. ఇది కొంతకాలంగా అనారోగ్యంతో ఉందని జూ పార్క్ అధికారులు తెలిపారు. ఇంటర్నల్ ఆర్గన్స్ దెబ్బతినడంతో తాబేలు చనిపోయినట్టు పోస్ట్‌మార్టంలో తేలిందన్నారు. పరిశోధనల కోసం తాబేలు శాంపిల్స్‌ను రాజేంద్రనగర్‌లోని వీబీఆర్ఐ అండ్ వెటర్నరీ కాలేజీకి పంపామని చెప్పారు.





# బీ అలర్ట్
# అకాలం!
## మండే ఎండల్లో వర్ష సూచన

మార్చిలోనే మాడు పగిలే ఎండల కారణంగా భూ గర్భజలాలు అడుగంటి కళ్లముందే పంటలు ఎండిపోతున్నా చూస్తూ ఊరుకోవడమే తప్ప ఏమీ చేయలేకపోతున్న రైతన్నలకు వాతావరణశాఖ తీపి కబురు అందించింది. మండే ఎండల్లో చల్లటి కబురు చెప్పింది. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఈ నెల 16వ తేదీ నుంచి వర్షా లు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఏపీ, తెలంగాణ, పశ్చిమబెంగాల్, జార్ఖండ్, ఒడిశా, చండీగఢ్, మధ్యప్రదేశ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం , త్రిపురలో మార్చి 16 నుంచి 21 వరకు వర్షా లు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మార్చి, 20, 21 తేదీల్లో జమ్మూ కశ్మీర్‌లో, లడఖ్‌లో వర్షా లు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాలకు వాతావరణశాఖ సూచించింది.
హైదరాబాద్,

- ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులు
- ఏపీ, తెలంగాణకు వాతావరణశాఖ హెచ్చరికలు
- ఈ నెల 19 వరకు వర్షా లు పడే చాన్స్
- రైతులకు చల్లటి కబురు
- మండే ఎండలతో ఎండిపోతున్న పంటలు
- రబీ పంటలకు కాసింత ఊరట
- మామిడి తోటలకు పెద్ద దెబ్బ

### దంచికొడుతున్న ఎండలు..

కొద్ది రోజులుగా తెలంగాణలో ఎండలు దంచి కొడుతున్నాయి. మార్చి మధ్యలో దాదాపు 40 డిగ్రీలను టెంపరేచర్లు దాటిపోతున్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత విపరీతంగా ఉంటోంది. ఈ క్రమంలోనే వాతావరణశాఖ చల్లటి కబురు చెప్పింది. వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని తెలిపింది. తెలంగాణలో శని, ఆది, సోమ, మంగళవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్‌లోని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. హైదరాబాద్‌లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని తెలిపింది. మార్చి 18 వరకు ఉదయం వేళల్లో నగరంలో పొగమంచు వాతావరణం ఉండే అవకాశం ఉందని వెల్లడించింది. కాగా, శుక్రవారం తెలంగాణలోని పలు జిల్లాల్లో 41డిగ్రీల సెల్సియస్‌కు చేరువలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లోనూ గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదైంది. కాగా, రబీ సీజన్‌లో వరి, పత్తి, మిర్చి తోటలకు ఇప్పుడు కురిసే వానలు కాస్త ఊరట కలిగించనుండగా.. మామిడి రైతులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈసారి పెద్ద ఎత్తున వచ్చిన పూత, కొద్దిపాటి కాత ఈదురుగాలులకు రాలిపోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు.


### పిల్లలు, వృద్ధులు జాగ్రత్త..

ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్లు సూచిస్తున్నారు. పిల్లలు, వృద్ధులు అవసరమైతే తప్ప ఇళ్లల్లో నుంచి బయటకు రావొద్దని తెలిపారు. ఎండలు పెరగడంతో వడదెబ్బ కేసులు రాష్ట్ర వ్యాప్తంగా నమోదవుతున్నాయి. వడదెబ్బతోపాటు అలానే అతిసారం, డయేరియా తదితర సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



# చరిత్రలో ఈరోజు
(TODAY IN HISTORY: March-16)

## జననాలు



పొట్టి శ్రీరాములు

- 1751: జేమ్స్ మాడిసన్, అమెరికా మాజీ అధ్యక్షుడు
- 1764: మామిడి వెంకటాచార్యులు, తొలి తెలుగు నిఘంటు కర్త
- 1789: జార్జి సైమన్ ఓమ్, జర్మనీకి చెందిన భౌతిక శాస్త్రవేత్త. (మ. 1854)
- 1901: పొట్టి శ్రీరాములు, ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ ఆమరణ నిరాహారదీక్ష చేసిన అమరజీవి. (మ.1952)
- 1901: పి.బి. గజేంద్రగడ్కర్, భారతదేశ సుప్రీంకోర్టు ఏడవ ప్రధాన న్యాయమూర్తి (మ. 1981)
- 1917: ఆవుల సాంబశివరావు, న్యాయవాది, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర మొట్టమొదటి లోకాయుక్త, హేతువాది, ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్. (మ.2003)
- 1925: మునిపల్లె రాజు, భారత ప్రభుత్వ రక్షణ శాఖలోని ఇంజనీరింగు సర్వీసులో సర్వేయరుగా ఉద్యోగం చేసాడు
- 1928: ఉషశ్రీ, రేడియో వ్యాఖ్యాత, సాహిత్య రచయిత. (మ.1990)
- 1953: అమెరికన్ సాఫ్టువేర్ స్వేచ్ఛ కార్యకర్త, కంప్యూటర్ ప్రోగ్రామర్ రిచర్డ్ స్టాల్‌మన్ జననం
- 1969: బార్బడస్‌కు చెందిన వెస్ట్ఇండీస్ జట్టు మాజీ క్రికెట్ క్రీడాకారుడు ఓటిస్ గిబ్సన్ జననం

## మరణాలు



శ్రీరంగం గోపాలరత్నం

- 1935: జాన్ జేమ్స్ రికర్డ్ మెక్లియాడ్, నోబెల్ బహుమతి పొందిన శాస్త్రవేత్త (జ. 1876)
- 1963: ఎం. పతంజలి శాస్త్రి, భారతదేశ రెండవ ప్రధాన న్యాయమూర్తి (జ. 1889)
- 1968: సముద్రాల రాఘవాచార్య, సముద్రాల సీనియర్ గా ప్రసిద్ధి చెందిన రచయిత, నిర్మాత, దర్శకుడు, నేపథ్యగాయకుడు. (జ.1902)
- 1993: శ్రీరంగం గోపాలరత్నం, ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు.
- 2018: కె.బి.కె.మోహన్ రాజు, సినిమా నేపథ్యగాయకుడు, ఆకాశవాణి, దూరదర్శన్ కళాకారుడు. (జ.1934)

## జాతీయ/ అంతర్జాతీయ దినాలు

- జాతీయ టీకా దినోత్సవం






ఎమ్మెల్సీకవిత అరెస్ట్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. కవిత విషయంలో తండ్రిగా, బీఆర్ ఎస్ అధినేత కేసీఆర్ రియాక్ట్ కాకపోవడం

# వాళ్లవి చీప్ పాలిటిక్స్
## అంతా సానుభూతి డ్రామా

ఆ శ్చర్యం కలిగిస్తోందన్నారు. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. ప్రధాని మోదీ సైతం దీనిపై స్పందించడం లేదన్నారు. కేసీఆర్, మోదీ మౌనం వెనక మతలబు ఏంటి? అని రేవంత్ ప్రశ్నించారు. ఇద్దరూ కలిసి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు.

**మోదీ, కేసీఆర్‌వీ సీరియల్ డ్రామాలు..**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బ కొట్టేందుకు కేసీఆర్, మోదీ నాటకం ఆడుతున్నారని రేవంత్ అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు కవితను అరెస్ట్ చేయడం దేనికి సంకేతమని రేవంత్ ప్రశ్నించారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముందు ఈడీ వస్తుందని.. ఆ తర్వాత మోదీ వస్తారని గతంలో అనేవారని.. కానీ నిన్న ఈడీ, మోదీ కలిసే వచ్చారని రేవంత్ సెటైర్ వేశారు.

# నాది అక్రమ అరెస్టు

- న్యాయ పోరాటం చేస్తా
- లిక్కర్ కేసు కట్టు కథ
- ఎమ్మెల్సీ కవిత



తనపై తప్పుడు కేసు పెట్టారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈడీ తనను చట్టవిరుద్ధంగా అరెస్టు చేసిందని చెప్పారు. అక్రమ అరెస్టుపై న్యాయ పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. లిక్కరు కేసు ఒక కట్టుకథ అన్నారు. భారీ భద్రత నమడుమ ఈడీ అధికారులు ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో ఆమె మీడియాతో అన్నారు.మరోవైపు కవిత తరపున సీనియర్ న్యాయవాది విక్రమ్ చౌదరి, మోహిత్ రావు వాదనలు వినిపించనుండగా.. ఈడీ తరపున స్పెషల్ పీపీ ఎస్‌కే మట్టా, ఈడీ స్పెషల్ కౌన్సిల్ జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించనున్నారు. ఇక కవితకు మద్దతుగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ కోర్టు కు వచ్చారు.

# బీఎస్పీకి ఆర్ఎస్ గుడ్ బై

బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఆ పార్టీకి, రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్టు శనివారం ప్రకటించారు. ఈ మేరకు ట్విట్ లో వివరాలు వెల్లడించారు. అలాగే.. తన రాజీనామా లేఖను పార్టీ అధినేత్రి మాయావతికి పంపించారు. అనంతరం సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర పోస్టు పెట్టారు. బీఆర్ఎస్ పొత్తు ఒప్పందంలో భాగంగా ఎన్ని ఒడిదుడుకులొచ్చినా ముందుకు సాగాల్సిందేనని అన్నారు. కష్టసుఖాలు పంచుకోవాల్సిందేనని. ఇదే తాను నమ్మిన నిజమైన ధర్మమని ప్రవీణ్ పేర్కొన్నారు.

**పొత్తును భగ్నం చేయాలని బీజేపీ యత్నం..**

బీఎస్పీ బీఆర్ఎస్ పొత్తు వార్త బయటికి వచ్చిన వెంటనే బీజేపీ ఈ చారిత్రాత్మక పొత్తును భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేసిందని ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. దీనిలో భాగంగా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారని అన్నారు. బీజేపీ కుట్రలకు భయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేనని అన్నారు. తన ప్రస్థానాన్ని ఆపలేనని పేర్కొంటూ .. చివరి వరకు బహుజన వాదాన్ని నా గుండెలో పదిలంగా దాచుకుంటానని స్పష్టంచేశారు. బాధతప్తహృదయంతో. బీఎస్పీకి రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే రాజీనామా లేఖను మాయావతికి పంపిన అనంతరం ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను నందినగర్‌లోని ఆయన నివాసంలో కలవడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

# 6.67 కోట్లు సీజ్

- తనిఖీలు చేపట్టిన పోలీసులు
- భారీగా నగదు పట్టివేత



కరీంనగర్‌లో భారీగా నగదు పట్టుబడింది. పట్టణంలోని ప్రతిమ హోటల్‌లో తనిఖీలు చేపట్టిన పోలీసులు.. రూ.6.67 కోట్లను స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో డబ్బును సీజ్ చేశామని ఏసీపీ నరేందర్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న సొమ్మును కోర్టులో డిపాజిట్ చేస్తామని వెల్లడించారు.

# అందాల ఆరబోతలో ఆమె తర్వాతే



లోఫర్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల పరిచయం అయిన ముద్దుగుమ్మ దిశా పటానీ. ఈ అమ్మడు మొదటి సినిమాతో టాలీవుడ్ లో సక్సెస్ దక్కించుకోలేక పోయింది. అదే సమయంలో హిందీలో ధోనీ సినిమాలో నటించే అవకాశం దక్కడం, ఆ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకోవడంతో అక్కడ బిజీ అయ్యింది. ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలతో రెగ్యులర్ గా నెట్టింట వైరల్ అవుతూనే ఉంటుంది. తాజాగా లైఫ్ స్టైల్ ఆసియా ఇండియా మ్యాగజైన్ కోసం దిశా పటానీ అందాల ఆరబోత ఫొటో షూట్ తో కవర్ పేజీకి ఫోజ్ ఇచ్చింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# బాహుబలి సరసన మృణాల్



స్టార్ హీరోల చిత్రాల్లో కొత్త హీరోయిన్లకు అవకాశాలు కల్పించడం ప్రస్తుతం ట్రెండ్. ఒకసారి నటించిన నటితో హీరో కాంబినేషన్ రిపీట్ అవకుండా ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల ప్రేక్షకులకు కొత్త కాంబినేషన్ చూసిన ఫీలింగ్ కలుగుతుందని దర్శకుల ఆలోచన. ఆ ఆలోచన కారణంగానే 'సీతా రామం' ఫేమ్ మృణాళ్ ఠాకూర్‌కు ప్రభాస్ సినిమాలో అవకాశం వచ్చిందని తెలిసింది. 'సీతా రామం'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇటీవలే విడుదలైన 'హాయ్ నాన్న'తో మరో విజయం అందుకుంది. టాలీవుడ్‌లో నాయికల మధ్య పోటీ ఉన్నప్పటికీ, మృణాళ్‌కు మాత్రం అవకాశాలు వస్తున్నారు. రెబల్‌స్టార్ ప్రభాస్ కొత్త సినిమాలో ఆమెను ఎంపికచేసినట్టు ప్రచారం జరుగుతోంది. ఇదే నిజమైన పక్షంలో మృణాళ్‌కు మంచి అవకాశం వచ్చినట్టుగానే భావించవచ్చు. అయితే దీనిపై అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. మృణాళ్ ప్రస్తుతం విజయదేవరకొండతో 'ఫ్యామిలీ స్టార్' సినిమాలో నటిస్తోంది.

**అపురూప గౌరవం** : 2018లో ఆమె నటించిన 'లవ్ సోనియా' చిత్రం మానవ అక్రమ రవాణా నేపథ్యంలో తెరకెక్కి విమర్శకుల ప్రశంసలందుకుంది. ఆ సినిమాలో మృణాల్ అద్భుతంగా నటించడమే కాదు, పాత్ర పరంగా కథానాయికలు చేయలేని సాహసాలను చేసిందనే చెప్పాలి. అందులోని కొన్ని సన్నివేశాలు సోషల్ మీడియాలో ఇప్పటికీ ప్రత్యక్షమవుతుంటాయి. ఇదంతా దేనికంటే.. న్యూయార్క్‌లోని యూఎన్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన 'హ్యూమన్ కాస్ట్ ఆఫ్ కాన్ఫ్లిక్ట్ రిలేటెడ్ సెక్సువల్ వయోలెన్స్' కార్యక్రమానికి మృణాల్ హాజరవ్వనుంది. ఈ కార్యక్రమానికి ఆమెకు ఆ సంస్థ స్వయంగా ఆహ్వానం పంపింది.

# ఫేక్ న్యూస్



బాలీవుడ్ మెగాస్టార్ బిగ్‌బీ అమితాబ్ బచ్చన్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు వైరల్ అయిన విషయం తెలిసిందే. గుండెకు సంబంధించిన నొప్పితో బాధపడుతూ యాంజియోప్లాస్టీ సర్జరీ కోసం బిగ్ బి ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరినట్లు వార్తలు శుక్రవారం వైరల్ అయ్యాయి. ఇక ఈ విషయం తెలుసుకున్న బిగ్ బి అభిమానులు కూడా ఆయన త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. అయితే తాజాగా ఈ వార్తలను అమితాబ్ ఖండించారు. శుక్రవారం ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన అమితాబ్‌ను ఆరోగ్యం గురించి మీడియా ప్రశ్నించింది. ఈ సందర్భంగా అమితాబ్ మాట్లాడుతూ.. తాను ఆసుపత్రిలో చేరినట్లు వస్తున్న వార్తలు అబద్ధం అని అలాంటి వార్తలను ఎవరు నమ్మకండి అంటూ అమితాబ్ తెలిపాడు. ఇక ఈ విషయం తెలిసిన ఆయన ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకున్నారు.

# వెంకీ మామ కూతురి పెళ్లిసందడి



తెలుగు సీనియర్ హీరో విక్టరీ వెంకటేష్ రెండో కుమార్తె పెళ్లి రామానాయుడు స్టూడియోలో జరిగింది.. అందుకు సంబందించిన ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. హీరో వెంకటేష్ - నీరజల రెండో కుమార్తె హయవాహినికి గత ఏడాది విజయవాడ కు చెందిన ఓ డాక్టర్‌తో ఎంగేజ్ మెంట్ జరిపించారు. అయితే వీరిద్దరి పెళ్లి ఎప్పుడనేది దగ్గుబాటి ఫ్యామిలీ ప్రకటించలేదు.. కానీ ఇప్పుడు సైలెంట్ గా పెళ్లి చేశారు.. హీరోల ఇంట పెళ్లి అంటే హడావిడి మాములుగా ఉండదు.. కానీ వెంకటేష్ ఎందుకు సింపుల్ గా చేశారో అని అభిమానులు ఆలోచనలో పడ్డారు.. హయవాహిని పెళ్లి గత రాత్రి హైదరాబాద్ లోని రామానాయుడు స్టూడియోలో ఘనంగా జరిగింది.. ఈ పెళ్లికి కేవలం కుటుంబ సభ్యులు, సినీ ఇండస్ట్రీలోని ప్రముఖులు మాత్రమే హాజరైయారు.. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇకపోతే , వెంకటేష్,నీరజ దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఓ కొడుకు ఉన్నాడు..

# ఆ విమర్శలు తట్టుకోలేకపోయా



నటన నుంచి కాస్తంత విరామం తీసుకున్న హీరోయిన్ సమంత మళ్లీ రీఎంట్రీకి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో పలు వేదికలపై ఇంటర్వ్యూలు ఇస్తూ అభిమానులకు మళ్లీ చేరువయ్యే ప్రయత్నం చేస్తోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన ఓ వేడుకలో పాల్గొన్న ఆమె పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "నేను 10 రకాలు పనులు చేస్తాను. ఐదు గంటల పాటు మాత్రమే నిద్రపోతాను. నా కెరీర్‌లో కొన్ని బాధపడిన సంవత్సరాలు ఉన్నాయి. దాని వల్ల సినీ ఇండస్ట్రీలో అగ్రస్థానంలో ఉన్న క్షణాలను ఆస్వాదించలేకపోయా. అయితే, నేను లేడీ ఓరియెంటెడ్‌గా నటించిన యశోద సినిమా ప్రమోషన్స్‌లో పాల్గొనలేకపోయాను. ఈ క్రమంలో చాలా రూమర్స్ వచ్చాయి. అవన్నీ తట్టుకోలేకపోయా. తప్పనిసరి పరిస్థితుల్లో నా వ్యాధి గురించి బయటపెట్టక తప్పలేదు. అంతేకానీ మరేమీ లేదు. అలాగే యశోద సినిమా తరువాత నువ్వు ప్రమోషన్స్ చేయకపోతే సినిమా ఫ్లాప్ అవుతుందని అనడంతో ఒక్క ఇంటర్వ్యూ ఇచ్చాను. ఆ తరువాత ట్రీట్‌మెంట్ కోసం ఇంట్లోనే ఉండిపోయాను" అని వివరించింది.

# మత్తెక్కిస్తున్న మానుషి



మానుషి చిల్లర్ కి బాలీవుడ్ లో లక్ చిక్కలేదు. తనని తాను నిరూపించుకునేందుకు ఈ అందాల రాణి చాలా కాలంగా ప్రయత్నిస్తూనే ఉంది. ఇప్పుడు బడే మియాన్ చోటే మియాన్ పై చాలా హోప్స్ పెట్టుకుంది. సోషల్ మీడియాల్లో వీలున్నంత వరకూ తనవంతు ప్రచారం చేస్తూనే ఉంది. తాజాగా ఆన్ లొకేషన్ విజువలైజేషన్ కి సంబంధించిన ఒక ఆసక్తికర వీడియోని మానుషి షేర్ చేసింది. అందాలను బాగా ఆరబోయడంతో ఇది అంతర్జాలంలో వైరల్‌గా మారింది.